

అమీన్‌పూర్ : గూడెం మహిపాల్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్న చౌటకూరి బాల్‌రెడ్డి



రామచంద్రాపురం : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆర్సీపురం బీజేపీ నాయకులు



పటాన్‌చెరు : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పాండు, ఎంపీటీసీ మన్నెరాజు

# అడుగడుగునా జన నీరాజనం

- గులాబీ దండుకు దద్దరిల్లిన బొల్లారం
- మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బొల్లారం : గులాబీ దండుగా మారిన బొల్లారం మున్సిపాలిటీ

బొల్లారం, నవంబర్ 21 : ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే రోడ్ షో ప్రచారానికి మున్సిపల్ ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం రాక్షసుల పాలు కాకుండా బాగుండాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమన్నారు. ఐదేండ్లకోసారి ఎన్నికల ముందు ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్ నాయకులు పలికే మాటలకు మోసపోవద్దన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చినట్లు తెలిపారు. బొల్లారం మినీ ఇండియా అని మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో కాలంగా ఉన్న రక్షిత తాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఈఎస్ఐ డిస్పెన్సరీ బొల్లారానికి తెప్పిస్తామన్నారు. ఎన్నికల ప్రచార రోడ్‌షోకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా గులాబీమయంగా మారిపోయింది. బొల్లారం జనసంద్రంగా మారి జయహో కేసీఆర్ జై జీఎంఆర్ అంటూ నినాదాలు చేశారు. రోడ్ షో ర్యాలీలో కళాకారులు డప్పు దరువులు ఆటాపాటలతో అలరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజారాణి, బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్ షాక్**

బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కౌన్సిలర్ సంతోషాలక్ష్మారెడ్డి వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే నిర్వహించిన ఎన్నికల రోడ్ షోలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మున్సిపల్ నాయకులు చంద్రారెడ్డి, బాల్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డిల సమక్షంలో ఎమ్మెల్యే కౌన్సిలర్ సంతోషాలక్ష్మారెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**

పటాన్‌చెరు, నవంబర్ 21: బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్‌ఎస్ పటాన్‌చెరు మండల అధ్యక్షుడు పాండు అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో గ్రామ ఎంపీటీసీ మన్నెరాజుతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాండు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి భారీగా నిధులను ఇచ్చి రుద్రారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను మూడో మారు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మన్నెరాజు, సత్యనారాయణరెడ్డి, నాగరాజు, ఖలీల్ పాల్గొన్నారు.



గుమ్మడిదల : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఇతర పార్టీ నాయకులు



రామచంద్రాపురం : వాసవినగర్‌కాలనీలో ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్



బొల్లారం : రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



మనూరు : పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 21: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు జోరుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటుమండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి భూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది.



నారాయణఖేడ్ మండలం చాప్టా(కె)లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**భారీ సంఖ్యలో చేరికలు**

మనూరు, నవంబర్ 21 : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి చూసి బీఆర్‌ఎస్‌లో భారీ సంఖ్యలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మనూరు మండల పరిధిలోని ఉసిరికెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీరప్ప, నాగరాజు, లక్ష్మణ్, శంకర్‌రావు, అమృత్‌రావు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ రావు పాటిల్, గ్రామ సీనియర్ నాయకులు వెంకట్‌రావు, అనిల్, ఖదీర్, సోఫి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఛట్ పూజ


అమీన్‌పూర్, నవంబర్ 21: అన్నివర్గాల ప్రజలను గౌరవించే గొప్ప సంప్రదాయం తెలంగాణ ప్రజలదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్‌పూజ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయం పటాన్‌చెరు నియోజకవర్గం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులను ప్రాధాన్యత క్రమంలో అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే మనోజ్‌కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, సందీప్‌షా, సంజయ్‌సింగ్, జై కిషన్, ఉత్తర భారతీయులు పాల్గొన్నారు.



ఛట్‌పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

రామచంద్రాపురం, నవంబర్ 21: ఆర్సీపురం బ్రాహ్మణ సంక్షేమ సంఘం, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తికమాస వన భోజనాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పెద్దమ్మ తల్లిని, శివలింగాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తికమాసం వనభోజనాలు అందరిలో ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. భగవంతుడి కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

జిన్నారం, నవంబర్ 21 : పటాన్‌చెరులో గురువారం జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మండల బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు సూచించారు. మంగళవారం ఊట్ల శివారులోని ఎస్ఆర్ఎస్ గార్డెన్‌లో సమావేశాన్ని పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేశ్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎన్ ఫార్మాలో భారీ అగ్ని ప్రమాదం

పటాన్‌చెరు, నవంబర్ 21 : పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని ఎంఎస్ఎన్ ఫార్మా యూనిట్ 2లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి పాశమైలారం ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని ఎంఎస్ఎన్ ఫార్మాకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ 2లో సాల్వెంట్ల వద్ద మంటలు ప్రారంభమయ్యాయి. చూస్తుండగానే డ్రమ్ములు పేలడం ప్రారంభమైంది. రెండు బ్లాకులు అగ్ని ప్రమాద తీవ్రతతో తగలబడ్డాయి. పరిశ్రమ సిబ్బంది, కార్మికులు బయటకెళ్లి ప్రాణాలను కాపాడుకున్నారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో పాశమైలారం, పటాన్‌చెరు ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కెమికల్ ఫోమ్ చల్లడంతో తీవ్రత తగ్గి మంటలు అదుపులోకి వచ్చాయి. మంటలతో ఎవరికీ గాయాలు కాలేదని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఎంతమేరకు ఆస్తి నష్టం జరిగిందో తెలుపలేదు. బుధవారం ఫైర్ అధికారులు అంచనా వేస్తారని సమాచారం.